# కష్టాంక

ఆంటన్ చెహోవ్



స్వేచ్ఛానువాదం
అనిల్ బత్తుల



అధ్యాయం 1

# దారి తప్పిన కుక్క

రహదారిపై ఓ కుక్క అసహనంగా తిరుగుతూ ఉంది. అది ఆడ కుక్క. దాని పేరు 'కష్టాంక'. ఎవరైనా దాన్ని చూడగానే నక్కేమో అనుకుంటారు. దాని శరీరంపై ఎర్రటి గోధుమరంగు బొచ్చు ఉంది. దాని కళ్ళలో వెతుకులాట కనిపిస్తూ ఉంది. అది మంచులో నడుస్తూ తన పాదాల్ని మార్చి మార్చి చూసుకొంటూవుంది.

"తన యజమాని నుండి తను తప్పిపోవటం" అన్న విషాదగాథ దానికి స్పష్టంగా గుర్తుకొస్తూ ఉంది.

ఆరోజు ఉదయం తన యజమాని అలెగ్జాండ్రిచ్ తలపై టోపీ పెట్టుకుని, ఎర్ర



అధ్యాయం4

## వింత లోకం

కొద్ది సేపటి తరవాత కొత్త యజమాని ఓ ఆకారంలోని వింత వస్తువుతో గదిలోకి వచ్చాడు. ఆకారపు వస్తువుకి మధ్యలో ఓ గంట కట్టి ఉంది. ఆ గంటకు రెండు తాళ్ళు బిగించి ఉన్నాయి. ఒక తాడు కొనను తుపాకి ట్రిగ్గర్‌కి కట్టి ఉంది. ఇంకొక కొన విడిగా ఉంది.

ఆ వస్తువును గది మధ్యలో పెట్టాడతను. తాడు విప్పడం, బిగించడం ఇలా దాంతో కొద్దిసేపు కుస్తీ పట్టాడు.

చివరికి బాతువైపు చూస్తూ “ఇవాన్ ఇవానోవిచ్, పని మొదలుపెట్టండి”. అన్నాడు. బాతు తన స్థానంలో నిలబడింది.

“నమస్కరించండి” అన్నాడు.



అధ్యాయం 7

## సర్కస్

ఒకరోజు సాయంత్రం యజమాని ఓ వార్తాపత్రికతో హడావుడిగా గదిలోకి వచ్చాడు. అతడి వాలకం చూసి ఏదో విశేషం జరగబోతుందని గ్రహించింది కుక్క.

యజమాని దానితో ఇలా అన్నాడు. "ఆంటీ! బాతు స్థానాన్ని నువ్వు భర్తీ చేయాలి. నువ్వు, పిల్లి, పంది కలిసి 'ఈజిప్ట్ పిరమిడ్' ని తిరిగి ఆడాలి. మనకు వేరే దారిలేదు."

బయటకు వెళ్ళి కొన్ని నిమిషాల తర్వాత తలమీద టోపీ పెట్టుకుని సూటు బూటు వేసుకుని వచ్చాడు. పిల్లిని కోటులో పెట్టుకున్నాడు. పిల్లి తాపీగా కోటులో కూర్చుంది.

"ఆంటీ! నాతో రా" అన్నాడు యజమాని. కుక్క యజమానిని అనుసరించింది. కొద్దిసేపటి తర్వాత వాళ్ళు ఓ స్లెడ్జ్‌బండిలో కూర్చుని ప్రయాణిస్తున్నారు.

"మనం ఓటమిలో ఉన్నాం" అన్నాడు యజమాని.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kashtanka**

* * *